# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




## జాతీయ స్థాయి పోటీలకు స్మైలిక

2 లో

సంపుటి : 01 | సంచిక : 111 | వరంగల్ | శుక్రవారం, 09 జనవరి 2026 | పేజీలు : 02

## శాఖపరమైన సమస్యలపై

# తక్షణమే స్పందించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** పోలీస్ అధికారులు, సిబ్బందికి సంబంధించిన శాఖపరమైన సమస్యలపై పరిపాలన విభాగం తక్షణమే స్పందించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగం వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పరిపాలన విభాగం కార్యాలయములో తనిఖీలు చేపట్టారు. తనిఖీలు సిపిఓ కార్యాలయమునకు చేరుకున్న కమిషనర్‌కు అధికారులు పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ పరిపాలన విభాగం కార్యాలయములోని బడ్జెట్, ఎస్టాబ్లిష్‌మెంట్, పే, జనరల్ సెక్షన్లతో పాటు యం.ఎస్ సెక్షన్లు, ఇన్‌వర్డ్, ఆవుట్ వర్డ్‌లను పోలీస్ కమిషనర్ సందర్శించి సంబంధిత సెక్షన్ అధికారులు నిర్వహిస్తున్న విధులు అలాగే అ సెక్షన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విధులకు సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేసారు. అదనపు డిసిపి రవి, పరిపాలన విభాగం ఏ.ఓ సంపత్, సెక్షన్ సూపరింటెండెంట్లు రమేష్, యాకూబ్ బాబా, సంధ్య, జలజ, రమాదేవి, సురేందర్‌తో పాటు ఇతర పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.





### మాజీ ముఖ్యమంత్రికి

## మంత్రుల ఆహ్వానం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** మేడారం సమ్మక్క సారక్క జాతరకు విచ్చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ ను ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు మంత్రులు సీతక్క, కొండా సురేఖ. మంత్రులకు భోజనం పెట్టి ఆహ్వాన పత్రికను మాజీ సీఎం స్వీకరించారు.


# WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# సీఆర్పీ కుటుంబానికి ఆర్థికసాయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ముత్తారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ప్రాతిపదికన క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గా విధులు నిర్వహిస్తున్న కొంతం సాంబయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్సీ సిబ్బంది సహకారంతో మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఒక లక్ష 4 వేల 600 ఆర్థికసాయం అందించారు. సాంబయ్య కూతురు పేరున పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి కుటుంబసభ్యులకు పత్రాలు అందించారు. భూసారి అంజయ్య, ఓరుగంటి రమేష్, బైకానీ వెంకటయ్య, దాసు వెంకటేశ్వర్లు, ఇమ్మడి అశోక్, షరీఫ్, మధు, బలరాం నాయక్, వెంకట నర్సయ్య, వడ్లకొండ శ్రీనివాస్, విజయేందర్, తాడూరు రమేష్, ఈరెంటి సరేష్, అరుణ, మల్లేష్, మల్లికాంబ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ షాపుల పరిశీలన

## రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్

**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం బచ్చన్నపేట మండలంలో పర్యటించారు. యాసంగి సీజన్‌లో రైతులకు యూరియా ఎరువుల సరఫరా, పంపిణీ పరిస్థితులు, యూరియా బుకింగ్ యాప్ అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్.. గోపాల్ నగర్, పీఏసీఎస్ బచ్చన్నపేట, ఎంజీసీ బచ్చన్నపేట కేంద్రాలను సందర్శించి అక్కడి నిల్వలు, అమ్మకాలు, బుకింగ్ విధానం, రైతులకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు స్మైలిక

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** చెన్నూరు గ్రామానికి చెందిన మరో విద్యార్థిని జాతీయస్థాయి పోటీలలో సత్తా చాటునంది. డిసెంబర్ 21, 22, 23 తేదీలలోమెదక్ జిల్లాలోని తెలంగాణ క్రీడా ప్రాంగణం మనోహరాబాద్ లో తెలంగాణా రాష్ట్ర స్థాయి బాలికల సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ టోర్నీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీలకు స్మైలిక ఎంపిక కావడం జరిగింది. స్మైలిక గతం లో అనంతపురంలో మినీ జూనియర్స్(అండర్ 13)విభాగంలో జాతీయ స్థాయిలో పాల్గొని తెలంగాణకు తృతీయ స్థానం సాధించారు. ప్రస్తుతం ఈ నెల 9, 10, 11తేదీలలో హర్యానా లో జరిగే సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనుంది. కావున స్మైలిక ను జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి పేరు తేవాలని గ్రామ సీనియర్ క్రీడాకారులు, పెద్దలు కోరారు.



# అభివృద్ధి వైపు నూతన పాలకవర్గం తొలి అడుగు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** ప్రధాన కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం, మట్టి తొలగింపు పనులను నూతన పాలకవర్గం సభ్యులు నడుం బిగించారు. సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. సర్పంచి మాట్లాడుతూ.. పాలకుర్తి అభివృద్ధి, పరిశుభ్రత, పారదర్శక పాలన మా ప్రధాన లక్ష్యాలు.. గ్రామంలో ఏ సమస్య ఉన్న వెంటనే తెలియజేస్తే పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిరణ్ కుమార్, కార్యదర్శి వెంకటేశ్వర చారి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హైకమాండ్‌కు పాలకుర్తి పంచాయతీ!

## మీనాక్షితో పాలకుర్తి కాంగ్రెస్ అసంతృప్తి నేతలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మీనాక్షి నటరాజన్ తో పాలకుర్తి నియోజకవర్గం అసంతృప్త కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నేత కిషోర్ రెడ్డి, తొర్రూరు మాజీ ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి ఆమెతో ప్రస్తుత నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మేజర్ గ్రామపంచాయతీలను కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని వివరించారు. పాలకుర్తి పంచాయతీ ఏకంగా అధిష్టానం పెద్దలకు చేరడంతో ప్రస్తుతం ఈ అంశం నియోజకవర్గమంతటా హాట్ హాట్ టాపిక్ గా మారింది.





# పాఠశాల నిధులపై సమీక్ష సమావేశం

**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లా ఐడిఓసి సమావేశ హాలులో అదనపు కలెక్టర్, జిల్లా విద్య శాఖ అధికారి పింకేష్ కుమార్, హైదరాబాద్ SIET జాయింట్ డైరెక్టర్ ఎస్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యాశాఖ జిల్లా స్థాయి సమావేశంతోపాటు పీఎం శ్రీ పాఠశాలల నిధుల వినియోగం పై కూడా సమీక్ష సమావేశం నిర్వహించారు. AD సత్యనారాయణ మూర్తి, రాష్ట్రస్థాయి కోఆర్డినేటర్ అర్జున్, రాష్ట్ర క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనాథ్, రాష్ట్ర పీఎం పోషన్, జిల్లా కోఆర్డినేటర్లు, MEOలు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

## ఎస్సై సృజన్ కుమార్

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్సై సృజన్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341